# పోలరైజేషన్

## — న్యూటన్

"టూమచ్ దిస్ యీజ్ టూమచ్" అంటూ అరిచాడు రమణమూర్తి తను చదువుతున్న పేపరులోంచి దృష్టి మరల్చకుండానే.

అతని చుట్టూ ఆశీనులయిన బృందంలో ఎవరికీ అతని అరుపులపట్ల ఆశ్చర్యంకానీ, ఆసక్తికానీ ఏర్పడలేదు. కారణం అది రోజూ జరిగే కార్యక్రమమే కాబట్టి.

అదొక మహా సముద్రం—

కాదు మహా సముద్రం లాంటి ఆఫీసు-

ఆఫీసులో జలచరాలు లాంటి ఎంతో మందిలో వాళ్ళు కొంత మంది.

ఆ కొంత మందికి కొన్ని నిర్దిష్టమైన కార్యక్రమాలున్నాయి.

ఉదయం పది గంటలకు ఆఫీసు చేరుకోగానే, పురాణ కాలక్షేపంలాగా పేపరు తెరిచి పెద్దగా హెడ్ లైన్సు చదువుతూ మధ్య మధ్యలో తన వ్యక్తిగత అభిప్రాయాలుచుట్టూ చేరిన ఆశ్రితులకు విపులీకరించి చెబుతూ వుంటాడు రమణమూర్తి.

సరిగ్గా అలాంటి సమయంలో శ్రోతల్లో రెండు పార్టీలు ఏర్పడతాయి. ఒకపార్టీ రమణమూర్తితో ఏకీభవించితే, రెండవ పార్టీ వ్యతిరేకిస్తుంది. దాంతో వాదోపవాదాలు, వాగ్యుద్ధాలు, దూషణ భూషణలు, తరువాత శాంతి వాక్యాలు చివరికి రమణమూర్తి అందరికీ కాఫీ పోయించి కార్యక్రమానికి ముగింపు వాక్యం పలుకుతాడు.

ఇది రోజూ జరిగే తంతు అయినా ప్రతి రోజూ నూతనంగా వుంటుంది.

అసలు రమణమూర్తి పోయించే కాఫీ కోసమే కావాలని వీళ్ళు ఇలా రెండుగా విడిపోయి నాటకమాడుతుంటారని ఓ "టాక్" వుంది. ఏది ఏమైనా, తన అభిప్రాయంపై పలువురు సుదీర్ఘంగా చర్చించి, తరువాత పిగపట్టు వరకు రావటం రమణమూర్తికి గర్వకారణంగా వుంటుంది.

వెంటనే రమణమూర్తి ఓ తెల్లకాగితం తీసుకుని, నిలువుగా ఓ గీత గీసి దాన్ని రెండు భాగాలుగా విభజించాడు. ఒకదానికి కామేశం, రెండవ దానికి శర్మ అన్న హెడ్డింగ్ పెట్టి వారి వారి అభిప్రాయాలు వారి పేర్లక్రింద వ్రాసి వారి సంతకాలు సాక్షి సంతకాలు తీసుకున్నాడు.

రమణ మూర్తిని అడిగితే అసలు న్యూస్ పేపరు చదవటం గొప్ప ఆర్ట్ అంటాడు. చదువు వచ్చిన ప్రతి అడ్డమైన గాడిదకీ న్యూస్ పేపరు అర్థం అయితే ఇక దాని వాల్యూ ఏముంది అంటాడు, అంతేకాదు న్యూస్ పేపరును ఇడ్లీ మీద సాంబారుపోసి టకటకా లాగించేసినట్టుగా కాక; బాదం హల్వాను స్పూను మొనతో కొస్త కొస్త తీసి ఎక్కడ అయిపోతుందో అన్నట్టు సుతారంగా తింటూ ఆ టేస్టుకి ఆహా–ఓహో అంటూన్నట్టుగా చదవాలిట. అలా చదవటం, చదివి డైజెస్టు చేసుకోవటం. చేసుకొని పైకి స్వాభిప్రాయం వ్యక్త పరచటం అనేది ప్రిస్టేజ్‌ని పెంచే విషయంగా భావిస్తాడు. అంతేగాక ఆ ఆఫీసులో అలాంటి ప్రిస్టేజ్ మెయిన్‌టెయిన్ చెయ్యగల వాళ్ళు ఏ కొద్దిమందో అంటాడు రమణమూర్తి

ఆ కొద్దిమందిలో తను మొదటివాడని అనేకసార్లు స్పష్టంగా అన్నాడు.

"పబ్లిక్ ప్లేస్‌లో అడుక్కోవటం నేరం అని ఓ చట్టం ఏడిచిందిగదా; ఆ చట్టాన్ని అమలు పరచటంలో జాప్యం చెయ్యొద్దని అసెంబ్లీలో గొడవ చేసారట కొందరుసభ్యులు "అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు" అన్నట్టుగా వుంది." అన్నాడు రమణమూర్తి న్యూస్ పేపరు పేజీ తిప్పుతూ.

"మంచిపని చేశారు. ఎక్కడికి వెళ్ళినా వెధవ న్యూసెన్స్‌లా తయారు అవుతారు ఈ బెగ్గర్స్" అన్నాడు చంద్రం.

"ఈ రోజున దేశ జనాభాలో సగానికిపైగా బిలోపోవర్టీ లైనులో వున్నారు. ఇట్టి స్థితిలో దేశంలో దారిద్ర్య నిర్మూలన నిర్మాణాత్మకమైన పనులు జరిగితే తప్ప ఈ బిచ్చగాళ్ళ బెడద తప్పిపోదు" అన్నాడు శర్మ. అవడు దేశాన్ని తనకప్పగిస్తే ఏడాది తిరిగేలోగా అభివృద్ధి చేసే వాడిలా.

"నువ్వు ఎన్నయినా చెప్పు. ఈ దేశంలో బెగ్గర్సును తొలగించటం అసంభవం. కారణమేమంటే–ఈనాడు అదొక లాభసాటి వ్యాపారం అయిపోయింది. కేవలం భిక్షాటన ద్వారా మనకంటే ఎక్కువ సంపాదించేవారు చాలా మంది వున్నారు. అలాంటి వారికి ప్రభుత్వం ఉద్యోగం చూపించినా వాళ్ళు బెగ్గింగ్ మానరు" అన్నాడు కామేశం.

రోజూ లాగానే ఆ ఇష్యూమీద నిప్పురాజుకోవటం మొదలయింది.

పోటీలో కన్సొలేషన్ బహుమతి రు.250 పొందిన కథ



“[illegible] మరీ అంత ఇదిగా మాట్లాడకు. [illegible] కావాలని బిచ్చగాళ్ళుకారు. విధివశాత్తు [illegible] ఓడిపోయి బ్రతుకు తెరువుకోసం [illegible] చేసేవారు బాగుపడిపోతున్నారనటం [illegible] పాపం.”

“నిజమే బిక్షాటన అనేది మనలా ఇక్కడ నీట్‌గా డ్రస్ చేసుకుని; ఫ్యానుక్రింద కూర్చుని కాగితాలు గీకటం లాంటిదికాదు. ఆత్మాభిమానం చంపుకుని ఎదుటి వ్యక్తిముందు చేయి చాచటం ఎంతో హేయమైనది, హీనమైనది అలాంటి నీచమైన వృత్తి కావాలని ఎవరూ చేపట్టరు.”

“ఆత్మాభిమానం, హేయం, నీచం అనే మాటలు కంప్లీట్ బోగస్ ఆ మాట కొస్తే మనం ఆత్మాభిమానం చంపుకోవటంలేదా

ఆఫీసరు చివాట్లు పెడుతుంటే నోరుమూసుకుని పడివుండటంలా అప్పుడు ఆత్మాభిమానం ఏమవుతూంది. అసలు యీ రోజున బిచ్చగాడు కానిది ఎవరు? మనం వెళ్ళి బాస్‌ని ప్రమోషన్ కోసం కాకాపట్టటం ఏమంటారు బెగ్గింగ్ అనరూ? నాయకులు ఓట్లు కావాలని అడగటం బెగింగ్ కదూ"

"ఏది ఏమైనా ప్రభుత్వం తలుచుకుంటే బెగ్గర్సును తొలగించకలదు. తొలగించటం అంటే నిర్మూలించటంకాదు. ఏదైనా ఏర్పాటు చేసి వాళ్ళంతట వాళ్ళు బ్రతకగలిగేలా చేయవచ్చు."

"ప్రభుత్వంకాదు. ఆభగవంతుడుకూడా ఈ బెగ్గర్స్‌ను మార్చలేడు కారణం నేడు బెగింగ్ చాలా మంచి బిజినెస్ అయిపోయింది. దాన్ని ఎవరూ వదులుకోరు గాబట్టి. ముఖ్యంగా మన హైదరాబాదులో ఎంతోమంది మనకంటే బెటర్ ఎర్నింగ్ చేస్తున్నారు"

"ఛా! ఛా! బెగ్గర్స్‌కి అంత ఆదాయం వుంటే అలా హీనంగా ఎందుకు బ్రతుకుతారు?

"అంతా వేషం."

"వేషం కాదు ఏమీకాదు. వాళ్ళకి అంత ఆదాయం వుండదు. ఐ విల్ చాలంజ్."

"ఓ. కె. లెటజ్ బెట్."

"ఐ యామ్ రెడీ."

"ఎంత పందెం"

"ఓడినవాడు మన గాంగ్ అందరికి డ్రింక్ అండ్ డిన్నర్ ఎరేంజ్ చెయ్యాలి"

"ఓ. కే."

"ఓ. కే! బి రడీ"

మాటలు పూర్తిగా అలుముకున్న సమయములో రమణమూర్తి రంగప్రవేశంచేశాడు.

"కామేశం! ఇంతకీ ఓ బెగ్గర్ ఎంత ఎరన్ చేస్తాడని నీ అభిప్రాయం"

"నేర్పుగలవాడయితే కోటి. ఆబిడ్స్, చార్మినార్ లాంటి బిజినెస్ సెంటర్సులో ఓ పాతికరూపాయలకు తక్కువకాకుండా సంపాదించగలడు" అన్నాడు కామేశం గాలిలో లెక్కవేస్తూ.

"అంటే రోజుమొత్తంలోనా!"

"అవును! రోజు అంటే రోజంతాకావచ్చు ఓపూటకావచ్చు."

"మరి నీ అభిప్రాయం ఏమిటి శర్మా!"

"ఎంత తన్నుకున్నా. ఎంత నేర్పుగల బెగ్గరుకైనాఆదాయం రోజుమొత్తంలో పాతిక రూపాయలురాదు" అన్నాడు శర్మ దృఢంగా బెగ్గర్స్‌పట్ల జాలికలవాడిలా.

వెంటనే రమణమూర్తి ఓ తెల్లకాగితం తీసుకుని, నిలువుగా ఓగీత గీసి దాన్ని రెండు భాగాలుగా విభజించాడు. ఒకదానికి కామేశం, రెండవదానికి శర్మ అన్న హెడ్డింగ్ పెట్టి వారి వారి అభిప్రాయాలు వారిపేర్లక్రింద వ్రాసి వారి సంతకాలు సాక్షిసంతకాలు తీసుకున్నాడు.

తరువాత ఎవరూ మాటమార్చకుండావుండటంకోసం ఈ కాగితం అవసరం.

"ఓ. కే, ఇక అసలువిషయం తేలేదెలా?" అన్నాడు రమణమూర్తి.

"ఏముంది ఇవాళసాయంత్రం ఆఫీసుఅయిపోయింతరువాత ఆబిడ్స్‌లో మనం ఓబెగర్‌ని సెలక్టుచేసుకుని ఇంటర్వ్యూ చేస్తేసరి!"

"వాడెందుకు నిజం చెబుతాడు"

"ఏం?"

"మనం పోలీసువాళ్ళమనో, లేక ఇన్‌కంటాక్స్ వాళ్ళమనో బెదిరిపోయి ఒక్కడు నిజం చెప్పడు"



నవ్వారు

"ఏం అమ్మాయ్! నువ్వు మావాడు పెళ్ళిచేసుకోలేకున్నారట మరి ముందుగా నా దగ్గరకెందుకు రాలేదు! అడిగాడు వర మేశ్వరరావు పార్వతిని.

"ఆవిషయమూ ఆలోచించావండి, చివరకు ఆయనేవద్దాన్నారు" అంది పార్వతి.

—కె వి పద్మనాభం (గుంటూరు)

"అయితే మరెలా!"

"మనం ఓ సెలవురోజున రోజంతా ఓ బెగ్గర్‌ని ఫాలోచేసి సాయంకాలంఅయ్యేసరికి ఎంత ఎరన్ చేస్తాడో తెలుసుకుంటేసరి"

"నో నో! మనం ఓ బెగ్గర్‌ని అంతసేపు ఫాలోచెయ్యలేము. అదీకాక అతని డబ్బాలో ఎన్ని నాణాలు పడుతున్నాయో లెక్కపెట్టగలమేమోకానీ, అవి ఎంతవిలువైనవి అంటే పదిపైసలా, ఐదుపైసలా అనేది దూరంనుంచి గమనించటం సాధ్యంకాదు"

"మరేం చేద్దామంటావు"

"గుడ్ ఐడియా మనలోఒకరు ఓ సెలవు రోజున బెగ్గింగ్‌చేస్తే"

"మనమా! ఈ పర్సనాలిటీ, ఈ సెటప్‌తో బయలుదేరితే సర్వేరిపోర్టు కరక్టుగారాదు."

"ఇంకో ఐడియా"

"ఏమిటది!"

"మన సెక్షన్‌లో చలపతి వున్నాడే అతను కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో ఎప్పుడూ ఫ్యాన్సీ డ్రస్ వేస్తుంటాడుగదా. అతను బెగ్గర్ వేషం వేసుకుని మనకోసం ఓచిన్న పరఫారమెన్స్ ఇవ్వమంటేసరి."

"తమాషాగా స్టేజిమీద అయితే యాక్టు చేస్తాడుకానీ, నిజంగా ఆబిడ్స్ సెంటర్‌లోనో మరోచోటో బెగ్గింగ్ చేయమంటే అతను ఎందుకు ఒప్పుకుంటాడు. రేపు ఇది పదిమందికితెలిస్తే అతని పరువుపోతుంది"

"ఆగండి! చలపతిగాడిగురించి నాకు బాగా తెలుసు. వాడుట్టి గడ్డితినే మనిషి. నీ శ్రమకు ఫీజు ఎంతోచెప్పు పేసేస్తాం అంటే వాడే దిగివస్తాడు."

అంతాకలిసి 'సి' సెక్షన్‌లో చలపతి దగ్గరకువె[illegible] అసలువిషయం కదలేసారు. మొదట

యువతరంగం

'దేశం మాకు ఏమిచ్చింది?'

పై అంశం మీద మేము యువకుల-యువతుల నుండి అభిప్రాయాలు సేకరించగా.... దాదాపు అందరూ ఈ క్రింది అభిప్రాయాన్ని వెలిబుచ్చడం విశేషం — • ఎడిటర్ •



పీళ్ళనడిలినా తరువాత ఎంతైనా ఇది తన పరువుప్రతిష్టలకి పంబంధించిన విషయం కాబట్టి ఓ వందరూపాయలిఇస్తే పాయంకాలం చీకటి పడింతరువాత ఓ ఫోర్ హవర్స్ ప్పేర్ చెయ్యగలనన్నాడు

వ్యవహారం ఇంతదూరంపచ్చేపరికి అంద రికీ దీనిమీద క్యూరియాసిటీ పెరిగిపోయింది.

రమణమూర్తి వెంటనే ఆఫీసుకు పర్మిషన్ పెట్టివెళ్ళి బెగ్గర్ వేషానికి కావలపిన చింకిబట్టలు ఫుట్ పాత్ మీద పాతబట్టలు అమ్మేవాళ్ళనుంచి పెలక్టుచేసి కొనుక్కువచ్చాడు.

ఐదు అయింతరువాత అంతాకలసి ముందు హోటల్ కివెళ్ళి బాగాటిఫిన్ పట్టించారు. తరు వాత పబ్లిక్ గార్డెన్ లో పొదలచాటుకువెళ్ళి ఆఫీసుబట్టలు మార్చుకుని బెగ్గర్ అవతారం ఎత్తాడు చలపతి.

చివరికి అంతాకలసి రెండు ఆటోల్లో నయా పూల్ బ్రిడ్జిచేరుకున్నారు అప్పటికి ఆరు దాటింది. చీకటిపడింది. అయినా మెర్క్యూరి లైట్స్ వెలుగులో నయాపూల్ రాజమహల్ లా వెలిగిపోతోంది.

చలపతి స్యూటబుల్ ప్లేస్ పెలక్టుచేసుకుని బ్రిడ్జిమీద ఇనుపకమ్ములనుఆనుకుని నిలబడ్డాడు.

మిగతావారంతా అంతదూరంలో తలాఒక చోట చలపతిని దృష్టిలోవుంచుకుని నిలబడ్డారు మామూలు జనంతో కలిసిపోతూ.

చలపతి నిజమైన బెగ్గర్ లా—"బాబా! అల్లాకే నామ్ పర్ దస్ పైసా దో" అంటూ చెయ్యిచాపి. గొంతు దీనంగాపెట్టి లయగా అరవటం మొదలుపెట్టాడు.

అయితే అరగంటదాటినా ఎవరూ పైసా రాల్చలేదు. పైగా ఆబ్రిడ్జిమీద బెగ్గర్స్ కాంపి టీషన్ కూడ ఎక్కువగానేవుంది.

మిత్రులంతా ఓపికగా వారివారి స్థానాల్లో నిలబడి పువపర్వే కొనసాగిస్తున్నారు.

సమయం ఏడున్నర అయింది.

రమణమూర్తి తనుకూడ ధర్మంచేసేవాడిలా చలపతి దగ్గరకువెళ్ళి "ఏమాత్రం కలెక్షన్ అయింది" అంటూ నెమ్మదిగా అడిగాడు.

"విల్ నాట్ ఎక్సీడ్ టు రుపీస్" అన్నాడు చలపతి.

అదే విషయం ఇవతలకివచ్చి మిత్రులంద రికీ రిలేచేశాడు.

సమయం గడుస్తూంది—

నయాపూల్ పై రద్దీ అధికం అయింది. ఇప్పుడు చలపతి డబ్బాలో నాణాలు బాగానే పడుతున్నాయి.

దీపస్తంభాలకి ఆనుకుని ఎంతో సేపటి నుంచీ నిలబడటంతో మిత్రులందరికీ కాళ్ళు గుంజటం మొదలుపెటాయి.

ఎనిమిదిన్నర అయింది.

తమ సర్వే ముగియటానికి ఇంకా రెండు న్నర గంటల సమయంవుంది తామేదో దేశ క్షేమం కోసం, సమాజశ్రేయస్సు కోసం ఏదో త్యాగం చేస్తున్న మహాపురుషుల్లా, ఓపికతో అంతా నిలబడివున్నారు.

చలపతి సైమింగ్ మెయిన్ టెయిన్ చేస్తూ "అల్లాకే నామ్ పర్ దస్ పైసాదో" అంటూ వుత్సాహంగా అరుస్తూనేవున్నాడు.

ఎంతైనా వందరూపాయలు ఫీజుతీసుకుంటు న్నాడు, కాబట్టి ఆ మాత్రం ఉత్సాహం చూపిం చకపోతే బాగుండదని లేని ఓపిక ప్రదర్శించ సాగాడు

రమణమూర్తి ఒకటి, రెండుసార్లు వెళ్ళి క్రికెట్ స్కోరు తెలుసుకున్నటుగా కలక్షన్స్ తెలుసుకో సాగాడు. వెళ్ళినప్పుడల్లా చలపతి




"ఏమిట్రా శీనూ ఆ పాపను అన్నిసార్లు ముద్దెట్టుకుంటున్నావు?'' అడిగిందివాళ్ళమ్మ.
"పెద్దయితే ముద్దు పెట్టుకోనివ్వదుగా" అన్నాడు శీను

—టి. కేశవ (కడియం)

డబ్బాలో అడుగుచూసుకొని చాకెట్లు, వక్కపొడి పాకెట్లు వేసి వస్తున్నాడు.

సమయం తొమ్మిది దాటింది.

కలక్షను పదిహేను రూపాయల దరిదాపు లకు చేరుకుంది. డబ్బాలో అర్థరూపాయి బిళ్ళలు, పావలాలు, ఒకటిరెండు రూపాయి బిళ్ళలుకూడా పడ్డాయి.

తాను ఓడిపోతానేమోనని శర్మకి కాళ్ళల్లో నీరసం పట్టుకుంది. ఇంతలో ఎవరో కాస్త టీతాగి వద్దామని ప్రపోజ్ చేశారు.

మిత్రులంతాకలసి బ్రిడ్జి చివరనగల ఇరానీ హోటల్ కు బయలుదేరారు.

రమణమూర్తివెళ్ళి చలపతి చెవిలో టీతాగి వస్తామని చెప్పివచ్చాడు.

చలపతికికూడా కాళ్ళు నెప్పిపుడుతూ వుండ వచ్చు. అంతేకాక అలా అరవటంవల్ల గొంతు ఎండిపోయివుంటుంది అతన్ని వదిలి తాము టీ తాగటం భావ్యంకాదని వీళ్ళకి ఎవరికీ స్ఫురించలేదు.

ఎంతఫీజు ఇచ్చినా, మరీ బిచ్చగాడిలా ట్రీట్ చేస్తూ తనని అలావదిలి వాళ్ళంతా టీ కోసం వెళ్ళటంతో చలపతికి వాళ్ళందరిమీద వళ్ళు మండిపోయింది.

ఓ పావుగంట తరువాత రమణమూర్తి బృందాన్ని వెంటబెట్టుకుని తిరిగి యధాస్థానా నికి వచ్చేసరికి, చలపతి తానుండవలసిన ప్రదే శంలో కనబడలేదు. పది అడుగులు అవతలికి మారి వుండవచ్చు అని బ్రిడ్జి అంతాతిరిగి చూసారు. కానీ అతని అడ్రసులేదు.

తమలాగానే అతనుకూడ టీ తాగటానికి వెళ్ళివుండవచ్చని ఎదురు చూశారు.

కానీ, అతనిజాడ తెలియలేదు.

వున్నట్టుండి చలపతి ఏమైపోయాడో తెలి యదు. ఎవరిని అడగాలి ఆ జనసందోహంలో ఆ గందరగోళంలో ఓ బిచ్చగాడిగురించి



వాకబుచేస్తే జవాబు చెప్పేదెవరు!

లేనిపోనిది ఇందులో తలపెట్టామని అంతా భయపడసాగారు. అయినా ఓపికగా పది దాటే వరకు నయాపూల్ వంతెనమీద కాళ్ళు పడిపోయేలా ఆ చివరినుంచి ఈ చివరివరకూ తిరుగుతూ మిత్రులంతా చలపతికోసం వెతికారు. కానీ చలపతి ఏమైపోయాడో అంతు పట్టలేదు.

చలపతిగురించి ఏదైనా విషాదవార్త వినవలసివస్తుందేమోనని అందరికీ భయం పట్టుకుంది.

చివరికి విసిగిపోయి ఎవరింటికి వాళ్లు వెళ్ళిపోయారు.

మరునాడుపదింటికి అంతాఆఫీసుకివచ్చారు.

చలపతి విషాదంగా మొహంపెట్టి వీళ్ళ ముందు ప్రత్యక్షమయ్యాడు.

రాత్రి ఎక్కడికి వెళ్ళావని ప్రశ్నించగా- "మీరు టీ తాగటంకోసం అలా వెళ్ళారా. అంతే ఎక్కడినుంచో ఓ పోలీసువాన్‌వచ్చింది నేను గమనించేలోగా ఇద్దరు పోలీసులు చెరో రెక్కపుచ్చుకుని నన్ను వాను ఎక్కించారు. అందులో చాలామంది బిచ్చగాళ్ళు వున్నారు మా అందరినీ బూతులు తిడుతూ సిటీకి పాతిక కిలోమీటర్ల దూరంలోగల బెగ్గర్సహోమ్‌కి తీసుకువెళ్ళారు.

"తరువాత"

"అక్కడ సెంట్రీకి నా జేబులో నాస్వంత డబ్బు ఓ వందరూపాయల కాగితంవుంటే లంచంఇచ్చి ఎలాగో బయటపడ్డాను. చేతిలో దమ్మిడీలేదు. బిచ్చగాడి అవతారంలో నడుచుకుంటూ ఇల్లుచేరేసరికి ప్రాణంపోయినంత పనిఅయింది." అన్నాడు అంతా మీవల్లే జరిగింది అన్నట్లుగా.

జరిగిందానికి అందరూ సిన్సియర్‌గా బాధపడ్డారు.

సర్వేపూర్తిగా జరగకుండా మధ్యలో ఆగిపోయింది కాబట్టి పందెం 'డ్రా' అయినట్టు రమణమూర్తి తీర్పు చెప్పాడు.

తాను ఓడిపోతాననుకున్న శర్మ ఇప్పుడు బయటపడినందుకు సంతోషించాడు.

చలపతికి ఇవ్వవలసిన వందరూపాయల ఫీజు, బెగ్గర్స్ హోమ్‌నుంచి బయటపడటానికి చలపతి ఖర్చుపెట్టిన స్వంతడబ్బు వందప్లస్ జరిగినదానికి నష్టపరిహారంగా మరో వంద కలిపిమూడు వందలు చలపతికిఇచ్చి జరిగింది మరిచిపొమ్మన్నారు.

కానీ చలపతికి వాళ్ళిచ్చిన మూడువందలు ప్లస్, ఆ రోజు డబ్బాలోవచ్చిన కలెక్షను ఇరవై రూపాయలు మొత్తం లాభించింది.

వాళ్ళు తనని వదిలిపెట్టి టీ త్రాగటంకోసం వెళ్ళటంతో చలపతికి వళ్ళు మండిపోయి వాళ్ళ ఆట కట్టించాలన్నట్టుగా అప్పటికప్పుడు ఆలోచన స్ఫురించి వెంటనే రిక్షాఎక్కి ఇంటికి వెళ్ళిపోయాడు.

కానీ తరువాత తరచూ చలపతి అదేవేషం వేసుకుని నయాపూల్‌మీద "అల్లాకేనామ్ పర్ దస్ పైసాదో" అంటూ కనబడటంతో రమణమూర్తి బృందానికి ఆ రోజున చలపతి ఏదో మోసంచేసి వుంటాడని గ్రహించారు.

అయినా ఏమీచేయలేక వూరుకున్నారు.

ఇప్పుడు చలపతి రోజూ ఓ త్రీ అవర్సు పార్ట్‌టైముగా బెగర్ వేషం వేస్తున్నాడు. రోజూ ఇరవై రూపాయలు కాకపోయినా పదినుంచి పదిహేను రూపాయలు దొరుకుతున్నాయి.

కాకపోతే:

తెరమీద యాక్టర్లు, స్టేజిమీద నటులు డబ్బుకోసం వేషం వేసుకుని నటించగా తప్పులేనప్పుడు, తను ఓ త్రీ అవర్సు బెగ్గర్ రోల్‌లో ఇక్కడ నిలబడితే ఏమిటీ తప్పు. కాకపోతే వాళ్ళకి ఫీజు ఏదో ఒక పార్టీనుంచి ముడుతుంది కానీ తనకి పదిమందినుంచి పదికాస్తలు దట్సాల్.

నగరంలో బెగ్గర్స్ ఎక్కువ అయిన కారణంగా బెగ్గర్స్ హోంని విస్తృత పరచాలని ప్రభుత్వం నిర్ణయించిదన్న వార్తవిని "టూమచ్, దిస్‌యీజ్ టూమచ్" అంటూ అరిచాడు రమణమూర్తి.

కానీ యీసారి అతనిముందు మునుపటిలా ఆశ్రితజనంలేరు. ✱

—ఎన్. రవిశంకర్

చూడాలనివుంది ?

